# నిస్వార్థ సేవకుడిని గెలిపించండి

- అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలి
- ఉత్తమ్ దంపతులకు పదవులపైనే యావ
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి నుంచి ప్రచారం ప్రారంభం

నేరేడుచర్ల, నవంబర్ 15 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థగా సేవలందిస్తున్న తనను మీ బిడ్డగా ఆదరించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని చిల్లేపల్లి మూసీ వద్ద గంగమ్మ ఆశీస్సులు తీసుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రచారం చిల్లేపల్లి, బోడల్‌దిన్న, సోమారం, ముకుందాపురం, దాచారం, కల్లూరు, పెంచికల్‌దిన్న, మేడారం, బక్కయ్యగూడెం, ఫత్తేపురం, జానల్‌దిన్న, వైకుంఠాపురం గ్రామాల్లో సాగింది. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తాను నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికలో తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన మీ రుణం తీర్చుకునేందుకు రూ.4వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గతంలో ఇక్కడ పాలించిన నాయకులెవరూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. స్థానిక బిడ్డగా ఇక్కడ ప్రజల కష్టాలు తెలిసినవాడిగా ప్రజలకు ఏం కావాలో వాటిని తీసుకొచ్చి సమస్యలు పరిష్కారించానని తెలిపారు. చిల్లేపల్లి మూసీ నది నీరు వృథాగా కృష్ణలో కలిసిపోకుండా చెక్‌డ్యామ్‌లు నిర్మించామన్నారు. అంతేగాక ఇక్కడ రైతుల కోరిక మేరకు మూసీ నదిపై లిఫ్టు ఏర్పాటు చేసి చెరువులను నిపండంతో పాటు సాగు నీంది స్తామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో వర్షాలు లేకపోయినా రైతులు వరి పంటను పండించారన్నారు. ప్రస్తుతం ధాన్యానికి మంచి ధర ఉందన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా ప్రస్తుతం తెలంగాణ తయారైందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఫించన్లు అందించేలా చూస్తానన్నారు. దొంగ గుర్తులను పెట్టించి ఉత్తమ్ గెలవాలని చూస్తాడని కారు గుర్తును మంచిగా గమనించి ఓటు వేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే ప్రజలు సురక్షంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ గోదావరి నీటిని పెద్దదేవులపల్లికి తీసుకొచ్చారని, అక్కడి నుంచి సాగర్ ఎడమ కాల్వకు నీటిని తీసుకొచ్చి ఇక్కడ రైతులకు అందిస్తామన్నారు. మండలంలోని సోమప్ప ఆలయానికి వెళ్లే రహదారికి రూ.2.72కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. రేవంత్‌రెడ్డి 24గంటల కరెంట్ వద్దని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతు బంధు దండగ అంటున్నారని, అవి కావాలా వద్దా అని ప్రశ్నించగా ప్రజలు ముక్తకంఠంతో కావాలని కోరారు. అంతకముందు చిల్లేపల్లి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముస్లీం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వాదం అందించారు.


నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


నేరేడుచర్ల మండలం సోమారంలో ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

### సోమప్పలో ప్రత్యేక పూజలు

ఎన్నికల ప్రచారం నేపథ్యంలో మండలంలోని అతి పూరాతణమైన సోమప్ప ఆలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాసశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ప్రసాదం అందించారు.

### బ్రహ్మరథం పట్టిన ప్రజలు

ఎమ్మెల్యే సైదిరెడ్డి మండలంలోని చిల్లేపల్లి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఏ గ్రామంలో చూసిన కోలాట బృందాలతో స్వాగతం పలకడంతో పాటు మహిళలు వచ్చి హారతులిచ్చి ఆశీర్వదించారు. నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే మీరే మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తారంటూ దీవించారు.

### ఉత్తమ్ మాయమాటలు నమ్మొద్దు

ఎన్నికల సమయంలో నియోజకవర్గానికి వచ్చి జిమ్మిక్కులు చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోవద్ద బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రానికి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. గంగమ్మ తల్లి సాక్షిగా శానంపూడి సైదిరెడ్డి గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీతో గెలవబోతున్నారన్నారు.

### తండాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే..

గత ప్రభుత్వాల పాలనలో వివక్షకు గురైన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వాటిని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రమణానాయక్ అన్నారు. రాష్ట్రంలోని 3140 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వాటి అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయించారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయబాబు, ఎంపీపీ జ్యోతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పీఏసీఎస్ చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంతు శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శాంతయ్యాచారి, మాజీ జడ్పీటీసీ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లంశెట్ల రమేశ్‌బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మండలాధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, పంగ శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు సావిత్రి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### సారుతోనే అభివృద్ధి

- అమరవీరుడు తల్లి శంకరమ్మ

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అమరుడు తల్లి కాసోజు శంకరమ్మ అన్నారు. గడిచిన పదేండ్లలో 60ఏండ్లలో జరగని అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్న శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. రాష్ట్రంలో సారు.. కారు... సర్కార్ రావాలంటే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.



### బీఆర్‌ఎస్‌లో చేరికలు

నేరేడుచర్ల మండలంలోని పులగంబాడు తండా గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బాణోతు నాగులుతో పాటు పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

- నియోజకవర్గవ్యాప్తంగా విస్తృత ప్రచారం

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 15 : మండలంలోని వేపలసింగారం, మర్రిగూడెం, లింగగిరి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీష మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేదలకు మేలు చేసేలా ఉందన్నారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండారెడ్డి, ఉదయ్‌భాస్కర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సైదయ్య, మన్మథరావు, సురేశ్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని బిల్యానాయక్ తండా గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తల్లి సత్యవతి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం బీఆర్‌ఎస్ పాలనలోనే జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగేందుకు ఎమ్మెల్యే సైదిరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, బీఆర్‌ఎస్ నాయకులు నవీన్‌నాయక్, కోటానాయక్ పాల్గొన్నారు.


మఠంపల్లి : ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి తల్లి సత్యవతి


నేరేడుచర్ల : ఐదో వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పట్టణంలోని ఐదో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు సరిత, సాయి, బాష, నాగవేణి, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, యూత్ అధ్యక్షుడు పోకబత్తిని రాజేశ్, నాయకులు నారాయణ, రాజేశ్, జగన్నాథచారి, నటరాజ్, సోమిరెడ్డి, సైదులు, లక్ష్మీనారాయణ, వినాయకరావు, రాంరెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు గ్రామంలో బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు ఆ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో మరోసారి మోసం చేసేందుకు ముందుకొచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మి ఆగంగావద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పెండెం వీరయ్య, పిడమర్తి అంజి, పిట్ట గణేశ్, పానుగోడు గ్రామ అధ్యక్షుడు చామకూరి అంజి, ఉప సర్పంచ్ గంధ్ర సైదిరెడ్డి, అనంతు చంద్రయ్య పాల్గొన్నారు. కీతవారిగూడెం ప్రచారంలో సర్పంచ్ కీత జ్యోతీ రామారావు, మాజీ సర్పంచులు కీత లక్ష్మయ్య, సంకబుడ్డి నర్సయ్య, దాసరి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ , కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మానసీర్, మైనార్టీ నాయకులు షఫీ, దొంతిరెడ్డి పద్మ, నవీన్ పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ రూరల్ : వేపలసింగారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


గరిడేపల్లి : పానుగోడులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు